

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 364 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 14 మార్చి 2025 | వెల : 4/-

# డీలిమిటేషన్‌పై పోరాటం



- బీజేపీ కుట్ర పూరితంగానే దక్షిణాది రాష్ట్రాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తోంది
- నియోజకవర్గాల పునర్విభజన ఉద్యానికి మద్దతు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దక్షిణాదిలో బీజేపీకి ప్రాధాన్యత ఉండటం లేదు
- అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు
- ఇది డీలిమిటేషన్ కాదు.. దక్షిణాది పరిధి తగ్గించే ప్రయత్నం
- బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు చెన్నైలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న సమావేశానికి వెళ్లే ప్రయత్నం చేస్తాం

**న్యూఢిల్లీ**

భారత దేశంలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన ఉద్యానికి మద్దతు ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కుట్ర పూరితంగానే దక్షిణాది రాష్ట్రాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరో పించారు. దీనికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాలు కదలాలని పిలుపునిచ్చారు. మార్చి 22న జరిగే దక్షిణాది రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశానికి రావాలని రేవంత్ రెడ్డిని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు వ్యక్తిగతంగా లేఖలు రాశారు. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన ప్రతినిధుల బృందం ఆయా సీఎంలతో సమావేశమై ప్రత్యేకంగా ఆహ్వానించనుంది. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమిళనాడు మంత్రి టి.కె.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం ఢిల్లీలో కలిశారు. తమిళనాడు సీఎం తరఫున సభకు ఆహ్వానించారు. నియోజకవర్గాల పునర్విభజ నతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టంపై చర్చించారు. దీనిపైనే చర్చించేందుకు 22న జరిగే - మిగతా3లో



## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి

కేంద్ర మంత్రి జైశంకర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ విజ్ఞప్తి

వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలి

తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలి

**ఢిల్లీ**

తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ మేనరకు వినతి పత్రం అందజేశారు సీఎం రేవంత్. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమా లైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం రేవంత్ కోరారు. తెలంగాణ రైజింగ్‌ను - మిగతా3లో



## మావోయిస్టుల లొంగుబాటు

- 17 మంది మావోయిస్టులు లొంగుబాటు
- గంగుకూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయిన మావోయిస్టులు
- లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి

# స్పీకర్‌పై అవిశ్వాసం... బీఆర్ఎస్ నిర్ణయం



- తెలంగాణలో స్పీకర్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది
- ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని సూచిస్తోంది
- లేకుంటే అవిశ్వాసం పెట్టేందుకు వెనుకాడబోం
- ఉదయం నుంచి తెలంగాణ అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు చోటు

**హైదరాబాద్**

తెలంగాణలో స్పీకర్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని సూచిస్తోంది. లేకుంటే అవిశ్వాసం పెట్టేందుకు వెను కాడబోమని ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రకటిం చారు. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇ వ్వడం లేదని ఆరోపించారు. ఉదయం నుంచి తె లంగాణ అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఉదయం సభ ప్రారంభమైన తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడారు. మొదట కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్‌కు స్పీకర్ అవకాశం ఇచ్చారు. ఈ చర్చలో మాట్లాడిన జగదీష్ రెడ్డి కాంగ్రె స్ పాలనపై విమర్శలు చేశారు. జగదీష్ రెడ్డి విమర్శ లను తిప్పి కొట్టిన అధికార పక్షం - మిగతా3లో



## 144 కోట్లు దాటిన భారత జనాభా

- మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు
- పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయి
- 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు.
- తాజాగా విడుదల చేసిన ఐక్యరాజ్యసమితి జనాభా నిధి





## చంద్రయాన్-4కి మార్గం సుగమం!

- విజయవంతంగా స్పాడెక్స్ శాటిలైట్స్‌ని అన్‌డాక్ చేసిన ఇస్రో!
- అంతరిక్షలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు
- వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు.
- ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయం

## ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు



- ఫిబ్రవరి 22వ తేదీన ప్రమాదం
- నాలుగు రోజుల క్రితం ఒక మృతదేహం గుర్తింపు
- ఏడుగురిని గుర్తించేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలు

## రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు

- కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది
- అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు
- అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం
- జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా.



**హైదరాబాద్**

రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిన అనంతరం నెక్లెస్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు. అసెం బ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం. జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సభ్యులు మధ్యలో అడ్డుకునే ప్రయత్నం చేస్తే స్పీకర్ గారిని వారిని - మిగతా3లో

# దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా..

**న్యూఢిల్లీ :** దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం. ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎఖింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**భారత్‌లోని 13 కాలుష్య నగరాలు**

బైర్నీహట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.
ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.
ముల్లన్‌పూర్ (పంజాబ్)
ఫరీదాబాద్ (హర్యానా)
లోనీ(ఉత్తరప్రదేశ్)
న్యూఢిల్లీ
గురుగ్రామ్(హర్యానా)
గంగానగర్(రాజస్థాన్)
గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)
భివాడీ(రాజస్థాన్)
ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)
హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)
నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊూ సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

**కాలుష్యానికి కారణాలు..**

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:
వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.
పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.
పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.
నిర్మాణ ధూళి: వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.
వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి.ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ఆర్టిఫిషియల్ హార్ట్‌తో 100 రోజులు

**న్యూఢిల్లీ :** వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు.తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్-ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడ లేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఆఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఆఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు.




దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు. ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్-స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు. ఈ ట్రయల్ 15 మంది రోగులకు అమర్చాలని వైద్యులు భావిస్తున్నారు.

# చంద్రయాన్-4కి మార్గం సుగమం!

హోలీ పండుగకు ముందు ఇస్రో దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. స్పాడెక్స్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అన్‌డాక్ చేసినట్లు ప్రకటించింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. ఇస్రో గతేడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ విజయవంతం కావడంతో స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4 తదితర మానవ అంతరిక్ష కార్యకలాపాలకు మార్గం సుగమం కానున్నది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రోను అభినందించారు. ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయమన్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలు అద్భుతంగా డీ డాకింగ్ జరిగాయన్నారు. ఇది భారత్ స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్ సహా భవిష్యత్‌లో ప్రతిష్టాత్మకమైన మిషన్‌లకు ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ మిషన్లు ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. జనవరి 16న భారత్ తొలిసారిగా స్పాడెక్స్ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. తొలిసారిగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేపట్టింది. ఇందులో ఇస్రో ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసింది. డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా భారత్ ఘనత సాధించింది. ఇస్రో త్వరలోనే భారీ ప్రయోగాలను చేపట్టబోతున్నది. ఈ ప్రయోగాల కోసం తప్పనసరిగా డాకింగ్ టెక్నాలజీ అవసరం. ఈ క్రమంలోనే ఇస్రో గతేడాది డిసెంబర్ 30న రెండు ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ 60 రాకెట్ సహాయంతో ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఏడాది జనవరిలో స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండు ఒక్కదానికొకటి దగ్గరగా తీసుకువచ్చి.. ఆ తర్వాత డాకింగ్ ప్రక్రియను ఇస్రో పూర్తి విజయవంతంగా పూర్తి చేసింది.




## 144 కోట్లు దాటిన భారత జనాభా



**న్యూఢిల్లీ :** పంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా గుర్తింపు ఉన్న భారత్‌లో జనాభా రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. 150 కోట్లవైపు వేగంగా దూసుకెళ్తోంది. మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు అవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనా వేసింది. ఈమేరకు తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈమేరకు పేర్కొంది. ఈ నివేదికలో ఇంకా చాలా ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయని తెలిపింది. 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు. ఇప్పుడు అది 144.17 కోట్లకు చేరిందని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి అంచనా వేసింది. 13 ఏళ్లలో 23 కోట్ల మంది పెరిగినట్లు తెలిపింది. ఇక చైనా 142.5 కోట్ల జనాభాతో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.ఇక ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో యువ జనాభా పెరిగింది. జనాభాలో 14 ఏళ్లలోపు వారు 24 శాతం మంది ఉన్నారు. 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న టీనేజర్లు 17 శాతం ఉండగా, 10 నుంచి 24 ఏళ్ల మధ్య యువత 68 శాతం ఉంది. ఇక 65 ఏళ్లు దాటిన వారి జనాభా కేవలం 7 శాతంగా ఉంది. ఇండియాలో యువ జనాభా ఎక్కువగా ఉండడం దేశ అభివృద్ధికి అనుకూల అంశం.ఇక భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరిగాయని ఐక్యరాజ్య సమితి తెలిపింది. అందుకే ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలో పురుషుల సగటు ఆయుష్షు 71 ఏళ్లు ఉండగా, మహిళల ఆయుష్షు 74 ఏళ్లుగా ఉందని వివరించింది.మొత్తంగా ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం భారత్‌లో జనాభా పెరుగుతున్నా.. దేశంలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడా మెరుగవుతున్నాయి. ఆరోగ్య రంగం మెరుగుపడుతోంది. ఆయుష్షు పెరుగుతోంది. శిశు మరణాలూ తగ్గుతున్నాయి. ఇవన్నీ శుభసూచకమే అని భారతీయులు అభిప్రాయపడుతున్నారు. భారత జనాభా 150 కోట్లకు చేరిన తర్వాత.. తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

## మావోయిస్టుల లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. గంగుళూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయారు. లొంగిపోయిన 17 మంది మావోయిస్టుల్లో 9 మందిపై 24 లక్షల రివార్డ్ ఉందని ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. గంగుళూరు ఏరియా కమిటీ డీవీసీఎం దినేష్ మొడియం దంపతులు లొంగిపోయారు. 2025లో ఇప్పటి వరకూ 65 మంది మావోయిస్టులు లొంగిపోయారని..137 మందిని అరెస్టు చేశాం. 56 మంది వేర్వేరు చోట్ల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.

## ఘనంగా మేనేజర్ ముస్తఫాకు సన్మానం




**బెల్లంపల్లి,మార్చి 13 (సూర్యరేఖ)** సింగరేణిలో మందమరి ఏరియా లైజనింగ్ గా నియమితులైన మేనేజర్ ఎండి ముస్తఫా,అడిషనల్ మేనేజర్ సంజయ్ సిన్హాలను బెల్లంపల్లి శాంతికని బీసీ అసోసియేషన్ కార్మికులు ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం బీసీ గౌరవాధ్యక్షుడు పి.రాజు ,అధ్యక్షుడు వెంకటేష్,ఉపాధ్యక్షుడు రమేష్, లు కలసి శాలువతో సన్మానించడం జరిగినది. మేనేజర్ ముస్తఫా సన్మానించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సూపర్వైజర్లు,యూనియన్ నాయకులు, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సదస్సు కోసం పచ్చటి చెట్లను నరికేస్తున్న బ్రెజిల్

**అతిథుల రాకపోకల కోసం చెట్లను కొట్టేసి రోడ్డు నిర్మాణం**

**అమెజాన్ అటవీ ప్రాంతంలో సమిట్ కోసం బ్రెజిల్ ఏర్పాట్లు**

**సదస్సు ఉద్దేశానికి విరుద్ధంగా ప్రవర్తించడంపై వెల్లువెత్తుతున్న విమర్శలు**

పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఉద్దేశించిన సదస్సు కోసం బ్రెజిల్ ప్రభుత్వం పచ్చటి చెట్లను నరికిస్తోం ది.. పచ్చదనం పెంచుకోవాల్సిన ఆవ శ్యకతను చాటిచెప్పే సదస్సు కోసం ఏర్పాట్లు చేస్తూ అదే పచ్చదనాన్ని తొలగిస్తోంది. విరివిగా మొక్కలు నాటాలని ప్రపంచానికి సందేశం ఇచ్చే సదస్సు కోసం ఇలా అడవులను నాశనం చేస్తూ ఏం చెప్పాలనుకుంటోందని బ్రెజిల్ పై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెజాన్ అడవులు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. వాతావరణంలోని కర్బన ఉద్గారాలను గ్రహించి భూమి వేడెక్కకుండా చూడటంలో, జీవవైవిధ్యంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో కీలకమైన అమెజాన్ అడవులను ధ్వంసం చేయడంపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.

# ఝూన్సీ లింగాపూర్ లో 33 కెవి సబ్ స్టేషన్ ను సందర్శించిన ఎస్సీ





**రామాయంపేట,మార్చి13(సూర్యరేఖ)** ఝూన్సీలింగాపూర్ గ్రామంలో గత కొద్ది రోజుల నుండి విద్యుత్ సమస్యలు ఉన్నందున మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి సమస్యను మాజీ సర్పంచ్ పంబాల జ్యోతి శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించి విద్యుత్ అధికారి ఎస్ఈకి ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఎస్ఈ కూడా వెంటనే స్పందించి సమస్యలకు తగినంత రూ.9.6 లక్షలు విడుదల చేయడం జరిగింది.దీంతో గురువారం ఝూన్సీలింగాపూర్ లో అదనపు పిటిఆర్ విద్యుత్ శాఖ మెదక్ ఎస్సీ శంకర్ ఆధ్వర్యంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ లో పిటిఆర్ భిగించారు.నిరంతర విద్యుత్ సప్లై కోసం భిగించారు.పీటీఆర్ ను బిగించడం పట్ల గ్రామస్తులు మాజీ సర్పంచ్ పంబాల జ్యోతి శ్రీనివాస్,నర్సారెడ్డిలు ఎమ్మెల్యే రోహిత్ రావుకు,విద్యుత్ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట ఏడిఈ ఆదయ్య రామాయంపేట ఏఈ తిరుపతి రెడ్డి,విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుమట్ల సత్యనారాయణ టంటం మస్తాన్ బాబు,సుంకరి రవికుమార్,బనప్పగారి నర్సారెడ్డి,మంగలి ప్రభాకర్,మాజీ సర్పంచ్ పంబల జ్యోతి శ్రీనివాస్,పంబాల కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ ఆనంద కేళి

**టేక్మాల్,మార్చి13(సూర్యరేఖ)**ఆటపాటలు,ఆధ్యాత్మికతల మేళవింపుతో ఘనంగా చేసుకునే పండగంటే హోలీనే.పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఆనందోత్సాహాలను పంచేదీ, విభేదాలను మరపింపచేసి ఐక్యత చేకూర్చేదీ ఈ పండగే. రంగులు,ఆటలు,వసంతాలు,రాధాకృష్ణుల ఆరాధన,చంద్రునికి పూజలు- ఇలా సంబరాల వెల్లువిది. 'హోలీ.. హోలీరె రంగ్ హోలీ.. చమకేళిరె హోలీ..'పాట వినిపిస్తోందంటే..రంగుల పండుగ వచ్చేసిందన్న సంకేతం.రంగులతో మెరుస్తూ, ఆటపాటలతో తుళ్లుతూ హోలీ ఆడదాం-అనేది పాటలోని భావం.చమ్కే,ఖేల్‌రే- పదాల కలగలుపుతో ఏర్పడి. వ్యవహారంలో కొన్నాళ్లకు 'చమకేళిరె'గా రూపాంతరం చెందింది. చిగురించిన చెట్లు వసంత రుతువుకి స్వాగతం పలుకుతూ కొత్త శోభను చేకూర్చే కాలమిది.ప్రకృతి సోయగాలు సరికొత్త సొగసులతో మనసుకు ఉల్లాసం కలిగిస్తుంటే..ఆనంద సందోహాలను మోసుకొస్తుంది హోలీ.ఈ రంగుల పండగ వ్యక్తిగతంగా ఉల్లాసాన్ని అందిస్తుంది,సామాజికంగా సత్సంబంధాలను పెంచిపోషిస్తుంది.



### రంగులే ఔషధాలు

శిశిరం గడిచి వసంత కాలం ఆరంభమయ్యే సమయం. వాతావరణం చలి నుంచి ఎండలకి మారే తరుణం.ఈ కాలంలో జరిగే మార్పు అనారోగ్యాలకు దారితీసే అవకాశముంది.వాటి నుంచి ఉపశమనం పొందేందుకు ఏర్పాటయ్యిందే వసంతకేళి.మొక్కల నుంచి తయారైన సహజ రంగులను చల్లుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను నివారించినట్లవుతుందని ఆయుర్వేద గ్రంథాలు చెబుతున్నాయి చెట్ల ఆకులు,పూలు,పండ్లు,బెరడు ఇతరత్రా ప్రకృతిసిద్ధంగా తయారయ్యే రంగులు ఔషధాలుగా పనిచేస్తాయి.దీన్నే రంగుల చికిత్స అంటారు.పూర్వం రకరకాల పూలను,సహజసిద్ధమైన కుంకుమ,పసుపులను చల్లుకుని సంతోషాన్ని పంచుకునేవారని పురాణేతిహాసాలు చెబుతున్నాయి.కాలక్రమేణా పూల స్థానంలో రంగులు వచ్చాయి.వీటిని అలాగే లేదా నీళ్లలో కలిపి చల్లుకుంటారు.

### శివుని ప్రార్థించిన రతీదేవి

పరమశివుడికి హిమవంతుడి పుత్రిక పార్వతితో వివాహం చేయాలని దేవతలు తలచారు.తపస్సు చేసుకుంటున్న శివుడి మనసును మరలించేందుకు మన్మథుణ్ణి నియోగించగా అతడు పూలబాణం ప్రయోగించాడు.కామదేవుడి వల్ల తనకు తపోభంగం కలిగిందని తెలుసుకున్న శివుడు మూడో నేత్రంతో అతణ్ణి భస్మంచేశాడు.అది తట్టుకోలేని కామదేవుడి భార్య రతీదేవి తన భర్తను బతికించమని వేడుకుంది.శివుడు అనుగ్రహించాడు కానీ శరీరం లేకుండా అనంగుడిగా జీవించేలా వరాన్ని ప్రసాదించాడు.అలా కాముడు తిరిగి బతికిన రోజు ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి కనుక కాముని పున్నమి,అనంగ పున్నమి అంటారు.

### వైకుంఠలోక ప్రాప్తి కలగాలంటే

హోలీని డోలో జాత్రా,దౌల్ ఉత్సవ్,డోలాపూర్ణిమ- అని కూడా పిలుస్తారు.ఈ రోజు శ్రీకృష్ణపరమాత్ముణ్ణి పూజిస్తారు. డోల అంటే ఊయల.శ్రీకృష్ణుణ్ణి ఉయ్యాలలో ఉంచి ఆరాధిస్తారు కనుక 'డోలోత్సవం' అంటారు.ఊయలలో అర్చించిన గోవిందుణ్ణి దర్శించిన వారికి వైకుంఠలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు.

హోలీ రోజు లక్ష్మీనారాయణ వ్రతం,అశోక పూర్ణిమా వ్రతం, శయనదాన వ్రతం,శశాంక పూజ,రాధాకృష్ణుల కల్యాణం చేస్తారని చతుర్వర్గ చింతామణి,పురుషార్థ చింతామణిలాంటి గ్రంథాలు తెలియజేస్తున్నాయి.మధుర మీనాక్షి తపస్సు చేసి సుందరేశ్వరస్వామిని వివాహమాడింది కూడా ఫాల్గుణ పూర్ణిమ నాడే కనుక..ఈ రోజు ఆలయాల్లో కళ్యాణవ్రతం నిర్వహిస్తారు.

### హోలీ మొదలైందిలా

బృందావనంలో శ్రీకృష్ణుడు,గోపికలు వసంతకేళి ఆడేవారు. పురాణ కథను అనుసరించి..ఒకరోజు కృష్ణుడు తల్లి యశోద వద్దకు వెళ్లి రాధ సౌందర్యాన్ని వర్ణించి ఆమె మేని రంగుకు తన ఒంటి ఛాయ పూర్తి విరుద్ధంగా ఉంది కనుక తన ప్రేమను అంగీకరించదేమోనని సందేహం వ్యక్తం చేశాడు. అప్పుడు యశోద నవ్వి..నచ్చిన రంగును రాధ ముఖానికి పులమమని సరదాగా అంది.తల్లి సలహాతో కృష్ణుడు రాధ ముఖానికి రంగులు పులిమాడు.రాధమ్మ తానూ తగ్గేది లేదన్నట్టు కృష్ణుడి మీద రంగులు చల్లింది.అలా వసంతకేళి మొదలైంది.నాటి నుంచి బృందావనం,మధుర,నందగావ్ ప్రాంతాల్లో హోలీ సంబరాలు చేసుకోవటం ఆచారమైంది. హరియాణాలో ధూలెండి,ధులంది పేరుతో ఉత్తరప్రదేశ్‌లో లత్మార్ హోలీ పేరుతో,బెంగాల్లో బసంత ఉత్సవ్ పేరుతో వేడుకలు జరుగుతాయి.

### అగ్నితో అనుబంధం

హోలీ అంటే అగ్నితో పునీతమైందని అర్థం.ఈ పండుగ ప్రస్తావన 'స్మృతి కౌస్తుభం'లో ఉంది.ఇది రాక్షస పీడ నివారణకు సంకేతం.పౌరాణిక కథనం ప్రకారం..ప్రహ్లాదుణ్ణి విష్ణుభక్తి నుంచి మరలించటానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాల్లో సోదరి హోలికని నియోగించటం ఒకటి.ఆమె హిరణ్యకశిపుడి సోదరే.బాలుణ్ణి మంటలకు ఆహుతి చేయమని కోరగా..ప్రహ్లాదుని ఒడిలో కూర్చోబెట్టుకొని అగ్నిలోకి దూకిందామె.విష్ణుమాయతో ప్రహ్లాదుడు రక్షణ పొందాడు కానీ హోలిక రాక్షసి చనిపోయింది.దీనికి సూచనగా హోలీ పండగకు మంటలు వేస్తారు..

# గ్రామాలలో ఖజానా ఖాళీ....

**పెరుగుతున్న అప్పులు**

**భారమవుతున్న నిర్వాహణ**

**నెత్తి పట్టుకుంటున్న కార్యదర్శులు**

**మౌళిక వసతుల నిర్వహణకు కటకట**

**చుట్టపు చూపుగా ప్రత్యేకాధికారులు...**

**దిక్కుతోచని స్థితిలో పంచాయతీల తీరు...**

**- బిల్లు రాక పాత సర్పంచ్లలకు తిప్పలు....**

**కొల్చారం,మార్చి13(సూర్య రేఖ)** కొల్చారం మండలం గ్రామ పంచాయతీలలో నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.ఇప్పటికే చేపట్టిన పనులకు బిల్లులు రాక కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి.కనీసం పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడా పంచాయతీల్లో చిల్లిగవ్వ లేదు.సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లిన పంచాయతీలకు ఇప్పుడు ఈ ఆర్థిక భారం పెను సవాల్ గా మారింది.పాలకవర్గాలు లేని పంచాయితీల్లో బాధ్యతల భారం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది.ప్రస్తుతం పంచాయతీ పాలనలో తామే కీలకం కావడంతో కార్యదర్శులు అడక త్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పంచాయతీల్లో పనులకు అవసరమైన నిధులు లేక సొంతంగా ఇంకెంతకాలం ఖర్చులు భరించాలో తెలియక తల పట్టుకుంటున్నారు.ప్రత్యేక ఏర్పాట్లకు నిధులు తప్పనిసరి.ఈ పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు మారడంతో కార్యదర్శులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీలో ప్రతి పని అర్థికప రమైన అంశమే,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సకాలంలో నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో గ్రామపంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారు.పంచాయతీలలో నిధులు లేక కార్యదర్శులే 2 సంత్సరాల నుండి ఆర్థిక భారాన్ని మోస్తున్నారు.దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి పంచాయితీ బాధ్యత నిర్వహిస్తూ ఉన్నారు.పంచాయతీల స్థాయిని బట్టి నెలకు రూ.50 వేల నుండి రూ.లక్ష రూపాయల నిధులు అవసరం పడుతున్నాయి.గత కొంతకాలంగా ఈ భారం అంతా పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తున్నారు.పంచాయతీ కార్మికులకు కొన్ని నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పనిచేయించడానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత సంవత్సరం జనవరి నెలాఖరులో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియగా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసిందే.ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు తీరిక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లి వస్తున్నారు.కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి పరిమితం అవుతున్నారు. ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్ తో పాటు పల్లె ప్రకృతి,పనులు పారిశుద్ధ్య నిర్వాహణ,చెత్త డంపింగ్ యార్డులు, స్మశానవాటిక,నిర్వాహణ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్,బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై దృష్టిలో పెట్టుకొని పంచాయితీ నిధులను వెంటనే విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా కామ దహన వేడుకలు..



**రాజేంద్రనగర్,మార్చి 13** రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలు కామ దహన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.హోలీ పండుగకు ముందు రోజు కాముడిని దహనం చేయడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా అత్తాపూర్ డివిజన్లోని హైదర్ గూడ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆవరణలో కాముని దహనాన్ని నిర్వహించారు.ముందుగా కాముడికి ప్రత్యేక పూజలు చేసి కామ దహనం చేశారు.కాముడి దహనం తర్వాతి రోజు (శుక్రవారం) ప్రజలు హోలీ పండుగను నిర్వహించుకోనున్నారు.ఊరూవాడ చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా హోలీ సంబరాలు జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ రావు,వివిధ పార్టీల నాయకులు మేడం రామేశ్వర్ రావు,మల్లారెడ్డి, విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథంలో వేస్తున్న భగవద్గీత రికార్డును నిలిపివేయాలి



**మందమర్రి,మార్చి13(సూర్యరేఖ)** కాలం చేసిన వారిని దహన సంస్కారాల నిమిత్తం మృతదేహాన్ని తరలించే సమయంలో వైకుంఠరథంలో వేస్తున్న భగవద్గీత రికార్డును పూర్తిగా నిలిపివేయాలని పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ కోరారు.అత్యంత పవిత్రమైన భగవద్గీత రికార్డు వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని,వైకుంఠ రథంలో రికార్డును వెంటనే నిలిపివేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు బిజెపి పట్టణ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒకప్పుడు ప్రతి ఆలయంలో ఉదయం భగవద్గీత శ్లోకాలతో మేల్కొనే వారమని,కానీ ఇప్పుడు భగవద్గీత అర్జున విషాద యోగం వినబడిందంటే ఎవరో శాశ్వత నిద్రలోకి జారుకున్నారని అర్థం చేసుకునే దుస్థితికి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహోన్నత జీవనానికి మార్గదర్శి భగవద్గీత అని,ప్రపంచంలో ఆనాటికి,ఈనాటికి, ఏనాటికీ సర్వశాస్త్రాల సారం శ్రీకృష్ణ గీతాజ్ఞానం అని,దానిని మించిన వ్యక్తిత్వ వికాస సారస్వతం మరొకటి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి,రాష్ట్ర నాయకులు రామటెంకి దుర్గరాజు,పట్టణ కన్వీనర్ కోలోటి శివ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ శాఖ అధికారులతో జిఎం సమీక్షా సమావేశం




**మందమర్రి,మార్చి13(సూర్యరేఖ)** సింగరేణి ఏరియాలోని పర్యావరణ పనితీరుపై జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.భూ సేకరణ,గనుల విస్తరణ కోసం అనుమతులపై అధికారులతో జీఎం చర్చించారు.ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎండి ఖదీర్,పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి,సంబంధిత సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ పట్టుకున్న కన్నేపల్లి పోలీసులు



**బెల్లంపల్లి,మార్చి13(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లిలో అక్రమంగా పెద్దింటి వెంకటేష్ జంగంపల్లిలో పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచాడని సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేశారు.సుమారు 3.5 క్వింటాళ్లు అతని ఇంట్లో దొరికాయని ఎస్సై తెలిపారు.ఈ బియ్యం ఎక్కడివని అతనికి విచారించగా ఇందూరు లక్ష్మణ్ సుర్జాపూర్ అనే వ్యక్తి తన ఇంట్లో ఉంచాలని,వెంకటేష్ తెలిపాడని వారి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కన్నెపల్లి ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనోవికాస్ విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు




**మందమర్రి,మార్చి13(సూర్యరేఖ)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలోని మనోవికాస్ పాఠశాల విద్యార్థుల సమక్షంలో వేడుకలను పట్టణ భారాస నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మనోవికాస్ విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ మార్గదర్శకత్వం లో కవితక్క ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మిలియన్ మార్చ్, నిరాహార దీక్షలు, సకల జనుల సమ్మె,రైలురోకో,బతుకమ్మ పండుగ,సడక్ బంద్ తదితర ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర ఏర్పాటులో కవిత కీలక పాత్ర వహిం చారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని రానున్న రోజుల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి అధికారం చేపట్టే దిశగా ఉద్యమిస్తామన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు మనోవికాస్ విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని,ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్ఠించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్,మేడిపల్లి సంపత్,బడికెల సంపత్,ఓ రాజశేఖర్, హర్ష, సంతోష్, వెంకట్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ కు అండగా జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్



**మందమర్రి,మార్చి13(సూర్యరేఖ)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సీనియర్ కరాటే మాస్టర్ కు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రమాద బాధితునికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, కోశాధికారి కనగర్తి రమేష్ లు మాట్లాడుతూ..జిల్లాలోని శ్రీరాంపూర్ కు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ భూమయ్య గత నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నడుము భాగంలో బలమైన దెబ్బ తగలటంతో ఆపరేషన్ చేయాలని,అందుకు రూ.2 లక్షలు అవుతాయని వైద్యులు తెలిపారని అన్నారు.కరాటేని జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న బాదితుని ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉండగా విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తమ తోటి మాస్టర్ కోసం రూ.25 వేలు విరాళాలుగా సేకరించి బాదితునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నాగలక్ష్మి,ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్,సీనియర్ మాస్టర్ లు హరికృష్ణ,నరేష్,ప్రసాద్, రమేష్ రాజా, రవి,రాజేష్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం



**-రామగుండం పోలీసు కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**

**-ఎదుటి వారికి ఇబ్బంది కలిగించవద్దు**

**-మహిళల పట్ల మర్యాదగా ఉండాలి**

**పెద్దపల్లి,మార్చి13(సూర్యరేఖ):** ఎదుటివారికి ఇబ్బంది కలిగించకుండా,మహిళల పట్ల మర్యాదగా ఉంటూ సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందామని రామగుండము పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు.హోలీ పండుగ సంద ర్భంగా రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజసిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని,ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు,లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని,ప్రధానంగా బహిరంగ ప్రదేశాలపై,అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు,యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని హేచ్చరించారు. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు రామగుండము పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని అన్నారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీసు కమిషనర్ తెలిపారు.

# మన సంస్కృతిని ప్రపంచానికి చాటిన ఘనత కవితక్కదే.

**-జాగృతితోనే బతుకమ్మ సంబరాలకు పునరుజ్జీవం**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**-మంథనిలో ఘనంగా కవిత జన్మదిన వేడుకలు**




**మంథని,మార్చి13(సూర్యరేఖ):** మన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచస్థాయిలో చాటిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ,జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మాజీ సీఎం కూతురు అయినా ఒక సాధారణ నాయకురాలిగా కవిత తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు.ఆనాడు తెలంగాణ ఉద్యమంలో సైతం తనవంతుగా ముఖ్య పాత్ర పోషించిందని,ప్రజల్లో అనునిత్యం మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకునేవారన్నారు. జాగృతి సంస్థను ఏర్పాటుచేసి అనేక సేవలు అందించడంతో పాటు ప్రపంచంలోని తెలుగువాళ్లకు మన సంస్కృతిని చాటి చెప్పారన్నారు.అలాగే ప్రతి గ్రామంలో బతుకమ్మ ఆటలు ఆడుకునేవారని,కానీ జాగృతి సంస్థ ద్వారా కవిత అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించి విశిష్టతను చాటారని,తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మకు పునర్జీవం ఇచ్చారని ఆయన కొనియాడారు.నిత్యం ప్రజల కోసం,తెలంగాణ కోసం ఆలోచన చేసే కవితకు మంథని నియోజకవర్గ ప్రజలు,నాయకులు,కార్యకర్తలు అభిమానుల తరపున పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపారు.

## పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రోడ్లను రోడ్లు వెడల్పు..

**బండ్లగూడలో 100 ఫీట్ల రోడ్లు..**

**రూ.101 కోట్లతో పనులు..**

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**బండ్లగూడ,మార్చి 13**బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలురోడ్లను 100 ఫీట్ల రహదారులుగా మార్చనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. పెరుగుతున్న వాహనాలకు రద్దీకి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న రోడ్లను వెడల్పుగా మారుస్తున్నట్లు తెలిపారు.ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ నుంచి వయా కిస్మత్ పూర్,బండ్లగూడ, జాగీర్ హెచ్పీ పెట్రోల్ పంప్ జంక్షన్ వరకు 5.5 కిలోమీటర్ల రోడ్డును రూ.66 కోట్లతో చేపట్టనున్నారు.అదేవిధంగా వివేకానంద విగ్రహం నుంచి వయా మున్సిపల్ ఆఫీస్,ఎక్సైజ్ అకాడమీ వరకు 2.05 కిలోమీటర్ల దూరానికి రూ.24.00 కోట్లు మంజూరు అయ్యాయి.దర్గా ఖాలీజ్ ఖాన్ వై జంక్షన్ నుంచి ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వరకు 0.85 కిలోమీటర్ల రోడ్డును రూ.11.00 కోట్ల నిధులతో వేయనున్నారు.మొత్తం రూ.101 కోట్లతో హెచ్ ఆర్ డిసిఎల్ సంస్థ చేపట్టనున్న రోడ్ల జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా గురువారం కమిషనర్ శరత్ చంద్ర, సిఈ శ్రీనివాస్, ఈఈ మహబుబ్ మియా,కిషోర్ బాబు,అరవింద్, డిఈఈ తులసి కృష్ణ,ఏఈఈ రాజ్ కుమార్,టౌన్ ప్లానింగ్ అధికారి వాణి తదితరులు పరిశీలించారు.

# జిల్లాలో వున్న మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు






**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,మార్చి13(సూర్య రేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లాలో ఉన్న మహిళ పోలీసు అధికారులు,సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..తల్లిదండ్రులు మన ఇంట్లో నుంచే మగ పిల్లలను,ఆడపిల్లలను సమానంగా చూడాలని అన్నారు.తల్లిదండ్రులు మగ పిల్లలకు ఇచ్చే స్వేచ్ఛను ఆడపిల్లలు ఇస్తూ మంచి విద్యను అందించాలన్నారు.సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు.మహిళలు ఈ రోజులలో తాము ఎందులోనూ తక్కువ కాదన్నా విషయాన్ని నిరుపించుకుంటున్నారని తెలిపారు.మహిళలు వంటింటికీ పరిమితము అనేది అనాటి పద్దతి,కానీ మహిళల్లో అపారమైన శక్తి సంపద ఉంది,ఆ శక్తిని సమాజం ముందు అవిష్కరించాల్సిన భాధ్యత మహిళలపైనే ఉంటుందన్నారు. మహిళా సాధికారతకు చదువు చాలా ముఖ్యం,పురుషులతో పాటు మహిళలను సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు.మహిళా ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు కూడా ఈ రెండింటినీ సమానంగా పెనవేసుకుని ముందుకు వెళుతున్న మహిళలు అభినందనీయమని కొనియాడారు.మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి మహిళ వారి కుటుంబానికి వెన్నుముక వంటి వారని అన్నారు.మహిళలు సామజిక, ఆర్థిక,రాజకీయ,క్రీడారంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారన్నా రు.మహిళలు నిర్భయంగా వుండాలన్నారు. సమాన అవ కాశాలు,స్వేచ్ఛ అందించగలిగి నప్పుడే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారన్నారు. మహిళ ఆత్మగౌరవం కోసం,అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు.మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు క్రమశిక్షణ నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులపై,గురువులపై ఉందన్నారు. మహిళలు ఆపద సమయాల్లో అధైర్యపడకుండా వెంటనే డయల్ 100కు సమాచారం అంధించాలని, ఆడపిల్లలు, మహిళలు ఎల్లపుడూ అప్రమత్తంగా వుండాలని అన్నారు. ఎల్లవేళలా పోలీసు వారు అందుబాటులో ఉంటారని, ఈ విషయంలో ఆడపిల్లలు, మహిళలు భయపడనవసరం లేదని అన్నారు.మెదక్ జిల్లా పోలీసు యంత్రాగం మహిళల భద్రత గురించి ప్రత్యేకమైన చర్యలు చేబడుతున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు.చివరగా వీధి నిర్వహణలో ఉత్తమ కనబర్చిన మహిళలకు ప్రశంసా పత్రాలు జిల్లా ఎస్పీ అందజేశారు.




## ఆనందంగా హోలీ పండుగను జరుపుకోవాలి..

**ఎస్పీ రాజేష్ చంద్ర**




**కామారెడ్డి,మార్చి 13( సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజలు హోలీ పండుగను ఆనందంగా,సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలను కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు మద్యం మత్తులో వాహనాలు నడపడం చేయరాదని సూచించారు.హోలీ పండుగ సందర్భంగా ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో వచ్చి అసత్య ప్రచాలను ప్రచారాలను నమ్మవద్దని ఆయన అన్నారు.సురక్షతమైన రంగులను ఉపయోగించుకోవాలని హానికరమైన రసాయనాలున్న రంగులను వాడవద్దని ప్రజలను కోరారు.ఇష్టపడని వ్యక్తులు ప్రదేశాలు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరనం నిషేధించినట్లు ఆయన తెలిపారు.నీటి బెలూన్లు గాజుపొడి కలిపిన రంగులు వాడవద్దని ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం శారీరక లేదా మానసిక వేధింపులకు గురి చేస్తే తీవ్రంగా నేరంగా పరిగణించబడుతుందని ఎస్పీ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం అసభ్యంగా ప్రవర్తించడం మద్యం మత్తులో అల్లాలు చేయడం నిషేధమని ఎస్పీ అన్నారు అత్యవసర పరిస్థితుల్లో 17 నంబర్లకు కాల్ చేయాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఆపద్బాంధవుడు షబ్బీర్ అలీ..

**నాయకులను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో పార్టీ చాలా ఇబ్బంది ఎదుర్కొంటుంది.**

**గణేష్ నాయక్**



**కామారెడ్డి,మార్చి 13(సూర్యరేఖ)** ఆపద్బాంధవుడు షబ్బీర్ అలీ అని లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్ అన్నారు.అలాంటి నాయకునికి ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం బాధాకరమని గణేష్ నాయక్ పేర్కొన్నారు. నిరంతరం ప్రజల కోసం పోరాడే నాయకుడు షబ్బీర్ అలీ అని వివరించారు.గౌరవనీయులైన మల్లికార్జున కార్గే,రాహుల్ గాంధీ,తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేసి వేణుగోపాల్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,లకు మీ నిర్ణయం వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు గుండె పగిలేలా చేసింది.మేము ఒక కార్యకర్తలుగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాం మహమ్మద్ షబ్బీర్ అలీ కరోనా సమయంలో ఎనలేని సేవ చేయడం జరిగిందని తెలిపారు.బడుగు వర్గాలకు ప్రతి వ్యక్తిలో తన అవునత్తన్యాన్ని చాటిన గొప్ప వ్యక్తి ఎందరో జీవితాలలో వెలుగు నింపిన ఆశాజ్యోతి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషిచేసిన మహానీయులు షబ్బీర్ అలీ వంటి గొప్ప నాయకుడికి మీరు ఎమ్మెల్సీ పదవిని ఇవ్వకపోవడం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.45 సంవత్సరాలుగా పార్టీకి కట్టుబడి ఉన్న పార్టీకి విధేయుడు అయిన ప్రజా నాయకుడికి మీరు ఇచ్చిన గౌరవం ఇదేనా..గెలిచే కామారెడ్డి సీటును త్యాగం చేసిన నాయకుడు నిజామాబాదులో అతి తక్కువ మెజార్టీతో ఓడిపోయారు.ఇంత గొప్ప కాంగ్రెస్ నాయకుడికి సంబంధించి మళ్లీ ఆలోచించాలని, సరియైన నిర్ణయం తీసుకోవాలని,మిమ్మల్ని మేము అడుగుతున్నాం. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ ఉన్నప్పుడు నుండి పనిచేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు ముస్లిం మైనార్టీ నేతకు మంత్రి పదవి ఇవ్వలేదు,ఇప్పుడు కార్పొరేషన్ మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ ప్రతి వర్గం ముఖ్యంగా ముస్లిం మైనార్టీల మద్దతును కాపాడుకోవడం ఎంతో కాంగ్రెస్ పార్టీకి అవసరం అన్నారు.ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేయడం మైనార్టీల సమస్యలను పరిష్కరించడం కోసం షబ్బీర్ అలీ దశాబ్ద అలా అనుభవం పరిపాలన నైపుణ్యం పార్టీ పట్ల అపారమైన నిబద్ధత,ముస్లిం సమాజంతో బలమైన అనుబంధము ఉందన్నారు.అంతేకాక ఆయన పార్టీలో హిందూ ముస్లిం అందరి పట్ల మంచిగుణం గల నాయకుడు.ముస్లిం మైనార్టీల ముఖచిత్రం అతనికి బాధ్యతలు అప్పగిస్తే కుల మతాలు అతీతంగా హిందువులకు మైనార్టీలకు సమస్యలు సులభంగా పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వం మరింత సమర్ధంగా పనిచేయగలదు.అలాగే ముస్లిం మైనార్టీలో పార్టీ పట్ల విశ్వసం పెరిగి భవిష్యత్తు ఎన్నికల్లో మరింత బలమైన మద్దతు లభిస్తుందని వెల్లడించారు.ప్రజలకు గొప్ప సేవ చేసి చేశాడని, అలాంటి నాయకులను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో పార్టీ చాలా ఇబ్బంది ఎదుర్కొంటుందని తెలిపారు.ఇప్పటికైనా పార్టీ పునారోలోచించి షబ్బీర్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి తెలంగాణ మంత్రి వర్గంలో చోటు కల్పించాలని గిరిజన నాయకులు ఏఐసీసీ అధిష్టానానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎస్టీ ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకరనాయక్,బానోత్ శ్రీనివాస్ నాయక్, బద్రీ నాయక్,తిరుపతి నాయక్,మానసిక నాయక్ ఓంకార్ నాయక్ తో పాటు లంబాడా సోదరులు పాల్గొన్నారు.

## హెూలీ వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్



**రామాయంపేట,మార్చి13(సూర్యరేఖ)** హెూలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్ ప్రకటన విడుదల చేశారు.హెూలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.ఇష్టపడని వ్యక్తులు,ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బహిరంగ ప్రదేశాల్లో,రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం,అసభ్యంగా ప్రవర్తించడం,మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

## పార్టీకి చేసిన సేవలు గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలి..

**గంప ప్రసాద్**



**కామారెడ్డి,మార్చి 13(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి మాజీ మంత్రి షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంప ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించాలని,ఎందరో పార్టీ మారిన షబ్బీర్ అలీ మాత్రం పార్టీ మారక పార్టీని నమ్ముకుని 45 సంవత్సరాలుగా అధికారంలో లేకున్నా నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న నాయకునికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆర్య వైశ్య జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కామారెడ్డి నియోజకవర్గంలో కుల మతాలకతీతంగా పలు దేవాలయాలకు తన వంతు సహకారం అందజేసిన నేత షబ్బీర్ అలీ అని కొనియాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా షబ్బీర్ అలీని పార్టీలోకి ఆహ్వానించి హెూమ్ మినిస్టర్ ఇస్తానని చెప్పిన నాకు కాంగ్రెస్ పార్టీ తప్ప వేరే పార్టీ మారే ఆలోచన లేదని చెప్పిన ఘనత షబ్బీర్ అలీని గంప ప్రసాద్ అన్నారు.నిరంతరం ప్రజల కోసం పోరాడే నాయకుడు షబ్బీర్ అలీకి అధిష్టానం ఆలోచించి మంత్రి వర్గంలోకి తీసుకొని కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినపించుకున్నారు.2023లో కామారెడ్డి నుండి షబ్బీర్ అలీ పోటీ చేస్తే భారీ మెజార్టీతో గెలిచేవారని అలాంటి సీటును రేవంత్ రెడ్డికి త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు.

# ఘనంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు





**బెల్లంపల్లి,మార్చి13 (సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంట చౌరస్తాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నిరుపేదలకు అన్నదాన కార్యక్రమన్నీ జాగృతి నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు రాకేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర మహిళల అభ్యున్నతికి పోరాటమే ధ్యేయంగా తెలంగాణ మహిళ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు చేసుకుంటు న్నారు.అంటే కవిత చొరవ మహిళలాలకోసం అహర్నిశలు కృషి చేస్తున్న కవితక్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కవితక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తెలంగాణ ప్రజల దీవనలతో బాగుండాలని, జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈట రాకేష్,మౌనిక్,మద్దెల గోపీ,సబ్బాని అరుణ్,అలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో ఏఆర్ కానిస్టేబుల్ వీరంగం






**కామారెడ్డి,మార్చి13( సూర్యరేఖ)** తాగిన మైకంలో ఏఆర్ కానిస్టేబుల్ వీరంగం సృష్టించాడు.తల్లిదండ్రులతో గొడవపడుతూ ఇంట్లో ఉన్న వస్తువులను పగలగొడుతుండగా అదే సమయంలో స్కూల్ నుంచి వచ్చిన మరదలు వీడియో రికార్డింగ్ చేస్తున్నగా ఈ గొడవ అంతటికి కారణం నువ్వేనంటూ మరదలుపై కర్రతో దాడి చేయడమే కాకుండా సెల్ఫోన్ గుంజుకొని బండకు కొట్టి సినిమా స్టైల్ లో ఫైటింగ్ జరిగినా ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.ఆస్తి పంపకాల విషయంలో ఏఆర్ కానిస్టేబుల్ సంతోష్ అతని సోదరుడు వేణుతో తరచూ గొడవ జరిగేది.తాగిన మైకంలో ఉన్న సంతోష్ తల్లిదండ్రులతో ఆస్తి పంపకాల విషయమై గొడవ పడుతూ ఇంట్లోనే వస్తువులను చిందరవందలుగా పడేశాడు.అదే సమయంలో ఇంటికి చేరుకున్న మరదలు బావ చేస్తున్న వీరంగాన్ని తన సెల్ఫోన్లో రికార్డు చేస్తుండగా ఈ విషయాన్ని గమనించిన ఆయన కోపంతో విర్రవీగుతూ తన వద్ద ఉన్న కట్టెతో దాడి చేశాడు. అంతటితో ఊరుకోకుండా రికార్డింగ్ చేస్తున్న సెల్ ఫోన్ ఆమె చేతుల నుంచి గుంజుకొని బండకేసి కొట్టాడు.అప్పటికే రోడ్డుపై జనం గుమ్మిగివుడి ఉండడం అదే సమయంలో సోదరుడు వేణు తన స్నేహితులతో కలిసి కారులో వచ్చాడు.తన భార్యను కొట్టడంతో ఆగ్రహించిన వేణు అన్నపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు.వేణు స్నేహితులు కానిస్టేబుల్ సంతోష్ ను నచ్చజెప్పి ప్రయత్నం చేయగా ఆగ్రామ్ తో ఊగిపోయిన ఆయన కారు అద్దాలు దాసం చేశాడు.దీంతో అన్నదమ్ములు గల్లాలు పట్టుకొని కొట్టుకుంటున్న క్రమంలో ప్రెస్ కులాటలు సంతోష్ కింద పడిపోవడంతో తలకు దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది.బావ మరదళ్ళు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి పరస్పర ఫిర్యాదులు చేసుకోగా భావ చేతిలో గాయపడ్డ మరదలను ఎస్ఐడి ఆంజనేయులు మెడికల్ కు పంపించారు.సుమారు గంటపాటు సినిమా స్టైల్ లో ఫైటింగ్ జరిగినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.కానిస్టేబుల్ సంతోష్ పై కేసు నమోదు.అక్రమంగా ఇంట్లో ప్రవేశించడమే కాకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ తన మరదలపై దాడి చేసిన కానిస్టేబుల్ సంతోష్ పై కేసు నమోదు చేసినట్లు బిక్కనూరు ఎస్సై డి.ఆంజనేయులు బుధవారం రాత్రి మీడియా తెలియజేశారు.

## ఉప్పల్ లక్ష్మీ నారాయణకాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

**హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,మార్చి 13 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ లోని లక్ష్మీనారాయణ కాలనీలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లూకాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు,మధు బాబు,సురేందర్ రెడ్డి,చిన్నారెడ్డి,వెంకట్ రెడ్డి, నాగరాజ్, శ్రీధర్,ప్రసాద్,పూర్ణచంద్రారెడ్డి,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి,ప్రతిభ,లక్ష్మి పుష్ప, పుష్పలత, సత్యవతి,శ్వేత,స్వాతి,అనురాధ,భార్గవి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా వార్షికోత్సవాలు





**మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు**

**ఉప్పల్,మార్చి13( సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవాల కు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రభాకర్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,మేడ్చల్ మల్కాజ్గిరి ఓబీసీ ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ,నందకిషోర్ యాదవ్, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, ఉలుగొండ నారాయణదాసు, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పలుగుల అంజయ్య పటేల్,నాగేష్ గుప్తా,షాగ రవీందర్,తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, బొద్దుపల్లి భీమ్,బొద్దుపల్లి లింగం, జ్ఞానేశ్వ ర్,వెంపటి శ్రీనివాస్,జెక్క పర్వతాలు,శీలం సుధా, డివిజన్ నాయకులు దేవాలయ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలి





**జోనల్ కమిషనర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి 13(సూర్యరేఖ)** ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కార కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని పది డివిజన్లలో పెండింగ్లో ఉన్న పనులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తారని తెలిపారని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్,గీత ప్రవీణ్ ముదిరాజ్,శిరీష సోమ శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్,ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణంలో మాదిగ అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణానికి స్థలం కేటాయించాలి





**బెల్లంపల్లి,మార్చి 13 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో మాదిగ అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణానికి స్థలం కేటాయించాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ,తహసిల్దార్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,లకు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.దీనికి సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించడం జరిగింది. అందుకుగాను అధికారులకు మాది హక్కుల దండోరా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుషణపల్లి నారాయణ,సీనియర్ నాయకులు ఆకునూరి రాజ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుషణపల్లి రాజాలింగు, అధికార ప్రతినిధి గోగర్ల శేఖర్,నియోజకవర్గ చేరికల ఇంచార్జి ఎనగందుల శివాజీ,పట్టణ అధ్యక్షులు కాంపల్లి సతీష్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంగే సారయ్య,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల కుమార్,యువ సేన అధ్యక్షులువేముల మల్లేష్ పట్టణ కార్యదర్శికలువల అనిల్,యువ నాయకులు పుల్లరి కనక రాజ్,వార్డు అధ్యక్షులు,తదితరాలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భూలక్ష్మిదేవి ప్రధమ వార్షికోత్సవంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మార్చి13 ( సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లోని శ్రీ శ్రీశ్రీ భూలక్ష్మీ దేవి ప్రధమ వార్షికోత్సవంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆ భూలక్ష్మీ కటాక్షం అందరి మీద ఉండాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కడిగే శేఖర్,గంధం హరిశంకర్, వేములదుర్గరెడ్డి సుంకరి ప్రభాకర్,దాడిగే లక్ష్మణ్, బ్రాహ్మాచారి, జాజుల నగేష్ గౌడ్, చెలపతి రావు, మధు సూదన్ రెడ్డి,రఘు నాథ్,శ్రీహరి గౌడ్, ప్రేమ్ కుమార్,వెంక టేష్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగే మహేష్. నవీన్ గౌడ్ కృష్ణ,ప్రశాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## రాంపూర్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం...



**నిజాంపేట,మార్చి13(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాల నందు సుమారు 12 సంవత్సరాల పాటు పని చేసిన ఉపాధ్యాయునిరాలు కవిత,సేవలు మరువలేనివి అని,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడానికి ఎంతో కృషి చేశారని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి మాట్లాడుతూ... ప్రాథమిక పాఠశాల రాంపూర్ కు జిల్లా స్థాయిలో గుర్తింపు రావడానికి కవిత సేవలు కూడా కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు కవిత సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశు రాములు,స్కూల్ చైర్మన్ ఇందిర,ఉపాధ్యాయులు గీత,సృజన,అర్జున్, ప్రభాకర్,రేఖ,సవిత, సంజన,విద్యార్థుల తల్లిదండ్రులు కలమ్మ,వజ్రమ్మ,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న వరి పంట పరిశీలన...

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట,మార్చి13(సూర్యరేఖ)** ప్రస్తుత ఎండ తీవ్రత వల్ల భూగర్భ జల మట్టం పడిపోవడం వల్ల గంట నీటి ఎద్దడిని వరి పంట నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని రైతు బండారి నాగమణి,పొలాన్ని గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు చక్కటి నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తే వరి పంటను రక్షించుకోవచ్చు అన్నారు.సరిపడా మోతాదు వరికి మళ్లల్లో నీటిని ఉంచాలి సాధ్యమైతే కాలువల ద్వారా కాకుండా పైపుల ద్వారా నీటి తడిని అందించడంతో భూమి పగుళ్లు(నెర్రెలు) రాకుండా చూసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు యాదగిరి పాల్గొన్నారు.

## 13 రోజులు గడుస్తున్న సరఫరా కానీ రేషన్ బియ్యం..





**నిజాంపేట,మార్చి13(సూర్యరేఖ)** మండలంలో మార్చి నెలలో 13 రోజులు గడుస్తున్న రేషన్ షాపులకు రేషన్ బియ్యం సరఫరా కాకపోవడంతో రేషన్ లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ప్రతినెల 1వ తారీకు నుండి 15 వరకు లబ్దిదారులకు అందించే రేషన్ బియ్యం నేటికి షాపులకు రాకపోవడం ఏంటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.నిరుపేద కుటుంబాలకు చెందినవారికి సమయానికి బియ్యం రాకపోవడంతో షాపులలో కొని తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ బియ్యం సరఫరా చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని రేషన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

## శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,మార్చి 13 (సూర్యరేఖ)** శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం నాచారం డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్,మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్,లను కలిసిన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,మార్చి13 (సూర్యరేఖ)** ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్,లను తన కార్యాలయంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, లను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈసీఐఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లతో పలు సమస్యలు,సిఎస్ఆర్ ఫండ్స్ గురించి చర్చించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి,సీసీ కెమెరాల ఏర్పాటు,అభివృద్ధికి నిధుల కోసం చర్చించడం జరిగింది. అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు మొదలైన విషయాలు సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,మహేష్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి బిజెపి పార్టీ మెరుపు ధర్నా




**డీసీ చాంబర్లు బైఠాయించిన నేతలు,అసోసియేషన్ ప్రతినిధులు**

**ఉప్పల్,మార్చి 13 (సూర్యరేఖ)** పది రోజుల క్రితం ఉప్పల్ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన షెడ్డుని కొందరు ప్రైవేటు వ్యక్తులు మాయం చేసిన విషయం తెలుసుకొని జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది.పది రోజులు గడుస్తున్నా జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి స్పందన లేకుండా ఉండటాన్ని నిరసిస్తూ గురువారం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు జిహెచ్ఎంసి కమిషనర్ చాంబర్ లో నెల పై కూర్చుని నిరసన తెలుపడం జరిగింది.వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు సంఘటనపై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటా మని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రేవెల్లి రాజు,మార్నేని ఫణిందర్,డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు, కార్యదర్శి ఆడేపు రమేష్,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మంగ సుధాకర్,కంచర్ల పరుశురాం,వెంకట్ ముదిరాజ్, జయరాం,వినయ్, విక్రమ్,శుభం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..




**చిల్కానగర్ డివిజన్లోని పార్కులు,స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి 13 (సూర్యరేఖ)** ఉప్పల్? నియోజకవర్గంలోని పార్కులు,స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ?బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చిల్కానగర్ డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై కలిసి కార్పోరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు,గార్డెన్ గ్రాసింగ్, గజాబొల ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్ యార్డ్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్,గ్రేవ్ యార్డ్ ఫ్లోరింగ్,స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు,గ్రేవ్ యార్డ్ లలో మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో అన్ని గ్రేవ్ యార్డ్ లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, డివిజన్లోని అన్ని పార్కులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బాలాజీ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,డివిజన్ మహిళా నాయకురాలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం..

**ఉప్పల్,మార్చి13 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.కె. విజయకుమార్ తెలిపారు.టిఎస్ కెసి ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డా.తిరుపతయ్య మాట్లాడుతూ. కొంగర్ కలాన్ లోని ఫాక్స్కాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ గా ఉద్యోగాలు నిర్వహించుటకు 54 మంది ఎంపికైనట్లు ప్రకటించారు.ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి చెందిన 31 మంది తృతీయ సంవత్సర విద్యార్థులతో పాటు అర్హులైన 23 మంది ఇతర అభ్యర్థులు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలు నిర్వహించిన ఎస్ కెఎస్ఎస్ సంస్థ ప్రతినిధులు




కెఎన్ డి.మూర్తి,రేణుక,లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సెల్ సభ్యులు పి.విజయ్ కుమార్, డా.ఆర్




చంద్రసాగర్,డా.ఎల్ చంద్రకళ,ఎం.మమత, పి.వెంకటేశ్వర్లు, ఇతర అధ్యాపక,అధ్యాపకేతర, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



**నిజాంపేట,మార్చి13(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలుగా పిట్ల మానస్విని,ఊడెపు రితన్య,ఉపాధ్యాయులుగా యశస్విని, అక్షిత,తేజ శ్రీ, అలేఖ్య,అను శ్రీ,లాస్య ,భవ్య శ్రీ,నవదీక్షిత్ నిశాంతు,లు బాధ్యతలు నిర్వహించారు.ఇందులో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మహా లక్ష్మీదేవి ప్రధమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి13 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో శ్రీశ్రీశ్రీ మహా లక్ష్మీదేవి ప్రధమ వార్షికోత్సవంలోని జరిగిన ప్రత్యేక పూజల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆ మహాలక్ష్మీ కటాక్షం అందరి మీద ఉండాలని ఆయన అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల మహేందర్, అన్య బాలకృష్ణ,రామ్ రెడ్డి, నిరంజనాచారి,కడిగ శేఖర్,గజ్జల సత్యరాజ్ గౌడ్,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హెూలీ పండుగ జరుపుకోవాలి..

**ఎస్ఐ ఎస్.రాజశేఖర్**




**మందమర్రి,మార్చి 13(సూర్యరేఖ)** ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా,ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ వేడుకలను జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ కోరారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...హెూలీ పండుగను శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే పండగ చేసుకోవాలని, సురక్షితమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.హానికరమైన రసాయనాలను రంగులను వాడకూడదని,ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూలీ పేరుతో రోడ్డు మీద వెళ్లే సంబంధంలేని వారిపై, ఇష్టపడని వ్యక్తులు,వాహనాలపై రంగులు చల్లితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించ వద్దని, మద్యం సేవించి రోడ్లపై అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధ రంగులతో హెూలీ పండుగను జరుపుకోవాలని ఎస్సై సూచించారు.ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జర్నలిస్టు సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ జిల్లా నాయకులు కందాల బలదేవరెడ్డి



**తుర్కయంజాల్,ఫిబ్రవరి13(సూర్యరేఖ)** తుర్కయంజాల్ జర్నలిస్టు సూరేపల్లి శ్రీనివాస్ అకాల మరణం సంగతి తెలుసుకొని జర్నలిస్ట్ కాలనీలో వారి నివాసంలో గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా బిజెపి నాయకులు కందాల బాలదేవ రెడ్డి,తుర్కయంజాల మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహారెడ్డి,బిజెపి రాష్ట్ర దళిత మోర్చా నాయకులు బచ్చిగళ్ళ రమేష్ లు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాలదేవరెడ్డి మాట్లాడుతూ..మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని,వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబానికి మేము అండగా ఉన్నామని వారికి భరోసా కల్పించారు.జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

## వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60 వ క్రీడా వార్షికోత్సవ వేడుకలు..



**మందమర్రి,మార్చి 13(సూర్యరేఖ)** 60 వ క్రీడా వార్షికోత్సవ వేడుకలను వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా యాక్టింగ్ జీఎం విజయ ప్రసాద్ (ప్రెసిడెంట్ ఆఫ్ డబ్ల్యూపిఎస్ జిఏ) హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సంస్థ సి ఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం క్రీడా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహిస్తు వారిని ప్రోత్సహిస్తుందన్నారు.ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి ఏటా అనేక బహుమతులు సాధించి సంస్థకి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు.క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి తోడ్పడతాయని,ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధి సాధిస్తుందన్నారు.అనంతరం ఏరియా,కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులను,క్రీడాకారులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, డివైపిఎం (చీఫ్ కోఆర్డినేటర్ డబ్ల్యూపీఎస్ జిఏ) మైత్రేయ బంధు,సీనియర్ పి.ఓ కేకే -5 ఎం కార్తీక్, క్రీడల గౌరవ కార్యదర్శి డబ్ల్యూపీఎస్ జిఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ,జనరల్ కెప్టెన్ శ్రీను,కళాకారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ల్యాప్ టాప్ పంపిణీ..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**పెద్దపల్లి,మార్చి13(సూర్యరేఖ):** కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి ఇంజనీరింగ్ 2వ సంవత్సరం చదువుతున్న రామగుండం ప్రాంతానికి చెందిన విద్యార్థినికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ల్యాప్ టాప్ పంపిణీ చేశారు.రామగుండం తబితా ఆశ్రమానికి చెందిన పేద విద్యార్థిని ఎస్.శ్రీజ తన ఇంజనీరింగ్ చదువుకు ఉపయోగపడే విధంగా ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు.8వ తరగతిలోనే తల్లిని కోల్పోయిన ఎస్.శ్రీజ తబితా ఆశ్రమంలో ఉంటూ చదువుకొని,పదవ తరగతిలో 10 జిపిఎ,ఇంటర్ లో 983/1000 మార్కులతో ఉత్తీర్ణత సాధించానని,జ్యోతిష్ మతి ఇంజనీరింగ్ కాలేజీలో సీటు లభించిందని,2వ సంవత్సరం చదువు కోసం ల్యాప్ టాప్ అవసరం ఉందని కోరుతూ ఇటీవల ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా స్పందించిన జిల్లా కలెక్టర్ రూ.40 వేలు నూతన ల్యాప్ టాప్ ను సంబంధిత విద్యార్థినికి గురువారం పంపిణీ చేశారు.రానున్న రోజులలో విద్యార్థిని చాలా చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# సర్కారు స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై సర్కిల్ అధికారులు కొరడా





**అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం..**
**ప్రభుత్వ స్థలంలో వెలసిన ఇండ్ల నేలమట్టం..**
**సర్కారు స్థలాలను కబ్జా చేస్తే పీడీయాక్ట్..**
**ప్రభుత్వ స్థలాలను కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం..**
**పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి శ్రీధర్**



**రాజేంద్రనగర్,మార్చి 13** ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై సర్కిల్ అధికారులు కొరడా జులిపిస్తోంది.సర్కార్ జాగలను కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలపై విరుచుకుపడింది. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టిఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను గురువారం పోలీసుల బందోబస్తు మధ్య రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు తొలగించారు. సర్వేనెంబర్ 156/1లో ఉన్న 3000 గజాల ప్రభుత్వ స్థలాన్ని మండల రెవెన్యూ నుంచి జిహెచ్ఎంసికి అప్పగించారు.ఆ స్థలంలో వివిధ కుల సంఘాల భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలో రూపొందించి మూడు సంఘాలకు కొంత స్థలాన్ని అప్పగించింది.మిగతా ఖాళీ స్థలంలో కొంతమంది అధికార పార్టీ నాయకుల కన్నుపడింది.దీంతో వ్యక్తులు రాత్రికి రాత్రే గదులు నిర్మించారు.కబ్జా విషయం అధికారులకు తెలియడంతో బుధవారం రాజేంద్రనగర్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి శ్రీధర్ హెచ్చరించారు.కూల్చి వేసిన స్థలాల్లో మరల నిర్మాణాలు చేపడితే ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయిస్తామని తెలిపారు. కూల్చివేతల్లో సెక్షన్ ఆఫీసర్ మహేందర్, నరసింహ స్రవంతిలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధర్నాలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి13(సూర్య రేఖ) :** మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి అక్రమంగా సస్పెండ్ చేసిన నేపథ్యంలో ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కేటీఆర్,హరీష్ రావు సహచర ఎమ్మెల్యేతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుమ్మరి మూలమాంబ జయంతి వేడుకలు..





**శంషాబాద్,మార్చి13** ఆతుకూరి మొల్ల,మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను రాశారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ శంషాబాద్ చౌరస్తాలో నిర్వహించిన కుమ్మరి మూలమాంబ (ఆత్మకూరు మొల్ల)జయంతి సందర్భంగా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆతుకూరి మొల్ల 16 వ శతాబ్దపు తెలుగు కవయిత్రి తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను రాసిందని గుర్తు చేశారు.ఆమె కుమ్మరి కుటుంబంలో జన్మించారని,కృష్ణదేవరాయల సమయం 16వ శతాబ్దపులోనిదని ప్రసక్తి అని పేర్కొన్నారు.మొల్ల శైలి చాలా సరళమైందని, రమణీయమైందని తెలిపారు.శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానకవులలో ఒకరిని కూడా తనపద్యంలో ఆమె పేర్కొనని కారణంగా ఆమె రాయలవారి సమయానికే కవయిత్రి అయి ఉండాలని భావిస్తున్నారన్నారు.జన సామాన్యంలో ప్రచారంలో ఉన్న కథలు మొల్ల,తెనాలి రామలింగడు సమకాలీకులని వెల్లడిస్తున్నాయని, 16వ శతాబ్దానికి చెందిన ఏకామ్రనాధుడనే చరిత్రకారుడు తన ప్రతాపచరిత్రలో మొల్లను పేర్కొన్నాడని వివరించారు.అందులో పేర్కొన్న సాంఘిక పరిస్థితులను బట్టి మొల్ల సుమారుగా 1581 కు ముందుగా జీవించి ఉండేదనిపిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం సభ్యులు,బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల జయంతి ఉత్సవాలకు సహకరించాలి





**రాజేంద్రనగర్ సర్కిల్ కార్పొరేటర్లను కలిసిన రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సభ్యులు..**



**రాజేంద్రనగర్,మార్చి13** రాజేంద్రనగర్ సర్కిల్ లో జరుపుకునే మహానీయుల జయంతి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేసే విధంగా అధికారులతో సమన్వయం చేసి నూతనంగా ఏర్పడ్డ కమిటీకి సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సర్కిల్ కార్పొరేటర్లను కోరారు.ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ సర్కిల్లోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడుగు అర్చన జయప్రకాశ్,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొంద్ర సంగీత గౌరీ శంకర్లను వారి వారి గృహాలలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో కలిసి వారిని సన్మానించి నూతన కమిటీని పరిచయం చేయడం చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. నూతన కమిటీకి అన్ని విధాలా సహకరిస్తామని కార్పొరేటర్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారిని కలిసిన వారిలో వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగ లారం శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, పంబాల రాజు,శ్రీ పచ్చ నర్సింగ్ రావు,పోయిల మోహన్ రావు,పత్యారా నర్సింహా,గౌడుగు సంజీవ,నాగని సురేష్, సి.చెన్నయ్య,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్,లేవి రాజ్ తదితరులు ఉన్నారు.

# అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా





**అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి కొరడా..**
**2 ఇళ్లు నేలమట్టం చేసిన అధికారులు..**
**అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు..**
**ఎసి పి.శ్రీధర్**

**రాజేంద్రనగర్,మార్చి 13** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరఢా ఝులిపిస్తున్నారు. గురువారం అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోల చేపడుతున్న రెండు భవన నిర్మాణాలను రాజేంద్రనగర్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నేలమట్టం చేశారు.చైతన్య విలాస్,అంబియన్స్ ఫోర్ట్ కాలనీలలో అక్రమ పెంట్ హౌస్,అక్రమ భవనాన్ని అధికారులు కూల్చివేశారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మరిన్ని భవనాలను కూల్చివేసినందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

**ఉపేక్షించేది లేదు..**

నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని రాజేంద్రనగర్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి శ్రీధర్ స్పష్టం చేశారు. అంబియాన్స్ పోర్ట్,చైతన్య విలాస్ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న ఒక పెంట్ హౌస్,మరో అనుమతి లేని అక్రమ నిర్మాణాన్ని గుర్తించామన్నారు.మంగళవారం రెండు అక్రమ నిర్మాణాల స్లాబ్‌లను కూల్చివేసినట్లు వివరించారు. ప్రభుత్వం నుంచి జీప్లస్ 3 అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా ఐదు అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామన్నారు.అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటివవారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అక్రమ



నిర్మాణాలను గుర్తిస్తే వాటిని కూల్చివేయకుండా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# పేద విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిభిరం







**మానవ సేవే మాధవ సేవా సంస్థ**
**చైర్మన్ ఏర్వ కుమారస్వామి**

**రాజేంద్రనగర్,మార్చి13** పేద విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని మానవ సేవే మాధవ సేవా సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో గురువారం బాబుల్ రెడ్డినగర్ అంగన్వాడీ సెంటర్ 2 లో డాక్టర్స్ క్రీనింగ్,న్యూట్రిషన్ బునియాడ్ ప్రోగ్రామ్ కింద మేడ్ట్రానిక్-యునైటెడ్ వే హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు.ఈ శిభిరంలో అంగన్వాడీ విద్యార్థులకు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ముఖ్యంగా ప్రోటీన్ పౌడర్, విటమిన్లు, మినరల్స్, పారాసెటమోల్, ఆయిల్ మెంట్,ఓఆర్ఎస్ వంటి అవసరమైన పోషక పదార్థాలను అందజేశారు.ఈ శిభిరం ద్వారా విద్యార్థుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి అనేక ఆరోగ్య సంబంధిత సేవలను అందించామన్నారు. నిర్వాహకులు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు గోంత్యాల శ్రీనివాస్, హేమలత, అంగన్ వాడీ టీచర్లు అనిత,లక్ష్మి, మాధవి,రత్న కుమారి, హెల్పర్లు సంగీత, ఇంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్లింక్ కామర్స్ ప్రైవేటు లిమిటెడ్ చర్యలు తీసుకోవాలి





**స్థానికుల డిమాండ్**

**మణికొండ,మార్చి13** మణికొండ మున్సిపల్ పరిధిలోని అల్కాపూర్ టౌన్ షిప్ లోని కుందన్ నగర్ కాలనీ రోడ్డు నంబర్ 13లో ఓ వ్యాపార సముదాయం స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని స్థానికులు వాపోతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఐడియోల్ ఎపిటోమా అపార్ట్మెంట్ ఉందని,వాస్తవానికి ఇది వ్యక్తిగత నివాస ప్రాంతమని,మున్సిపల్ అధికారులు ధృవీకరించి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.కానీ ఇక్కడ అధికారుల అనుమతులు లేకుండా నివాసితుల గృహ ప్రాంతంలో బ్లింక్ కామర్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే పేరుతో కమర్షియల్ యాక్టివిటీ అంగడిగా మార్పు చేసుకొని స్థానికులకు రాత్రి,పగలు నిద్ర లేకుండా ఉదయం 3 గంటలకు పాల ఉత్పత్తులతో మొదలై మధ్య రాత్రి వరకూ లావాదేవీలను కొనసాగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు.వారి వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తూ దినంలో లోడ్ వాహనాల చప్పుడు,మధ్య రాత్రి వరకు ద్విచక్ర వాహనాల చప్పుళ్లతో పాటు పనివారి మాటలతో సమయం గడపుతూ తమ వ్యవహారం నడుపిస్తున్నారన్నారు.ఈ చప్పుళ్లతో స్థానికులు ఇబ్బందులు పడుతూ పోలీసు అధికారులకు, మున్సిపల్ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని,ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా కొత్త కుర్మ యశ్వంత్



**తుర్కయంజాల్,మార్చి13(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ బుధవారం రిలీజ్ చేసిన పకటనలో తుర్కయంజాల్ కి చెందిన కొత్త కుర్మ యశ్వంత్ ని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించారు.ఈ సందర్భంగా కొత్త కుర్మా యశ్వంత్ మాట్లాడుతూ..ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు,ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి జీల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తనపై నమ్మకంతో తనను యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్టంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరేవిధంగా పని చేస్తానని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన ఏర్పడి 14 నెలల్లోనే సుమారుగా 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.అలాగే నాకు ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

## పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి..

**డీసీపీని కోరిన బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,మార్చి13** పదవ తరగతి పరీక్షలు సమీపించిన నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ అన్నారు. గురువారం సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ట్రాఫిక్ డీసీపీ టీ.సాయి మనోహర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటలకు పదవ తరగతి పరీక్షలు జరుగు సందర్భంగా వాహనాల రాకపోకలతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. మణికొండ మర్రిచెట్టు,చింతచెట్టు,పాత ఆంధ్రా బ్యాంకు,లాలమ్మ గార్డెన్,పంచవటి కాలనీ కూడళ్లల్లో వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుందని,కావున ఆ రద్దీని నియంత్రించడానికి వ్యవస్థను సమకూర్చి విద్యార్థులకు,ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.ఈ మేరకు సదరు డీసీపీ సానుకూలంగా స్పందించి సాధ్యమై ంత సహకారాన్ని అందిస్తామని తెలియజేసినట్లు తెలిపారు.డీసీపీని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేంద్ర,ముత్తంగి లక్ష్మయ్య,యాలాల కిరణ్, భాను చందర్,సుమనలిని,బొడ్డు శ్రీధర్,యాలాల బెన్నీ,సయ్యద్ రఫీక్‌లు పాల్గొన్నారు.

## పార్కు స్థలాల జోలికొస్తే సహించేది లేదు..

**బండ్లగూడ పార్కు స్థలాన్ని కాపాడిన మున్సిపల్ అధికారులు**
**మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**





**బండ్లగూడ,మార్చి 13** కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాన్ని బండ్లగూడ మున్సిపల్ అధికారులు కాపాడారు.కార్పొరేషన్ పరిధిలోని 8వ వార్డ్ నందుగల భవానీకాలనీలోని పార్క్ స్థలం,దేవాలయం స్థలం,వాటర్ ట్యాంక్ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు యత్నించారు. దీంతో స్థానికులు,నాయకులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి వాణి తమ బృందంతో కలిసి వెళ్లి పార్క్ స్థలం (1034 గజాలు), దేవాలయ స్థలం (600 గజాలు) వద్ద బోర్డులు ఏర్పాటు చేయించారు. అక్కడ త్వరలో అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో స్థానికులు, నాయకులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది





ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది. రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ - అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు.చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం.ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ - అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400-500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది. దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.



దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

## రాజా సాబ్ ఆడియన్స్‌కు రేర్ ఎక్స్ పీరియన్స్?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది.థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు. ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కన్ ఫ్యూజన్ కొనసాగుతూనే ఉంది. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని మేకర్స్ ఊరిస్తున్నారు తప్ప సినిమా నుంచి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయట్లేదు. ఈ విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింటెడ్ గా ఉన్నారు. రాజా సాబ్ సెప్టెంబర్ రిలీజ్ అని కొందరు అంటుంటే దసరా బరిలో దిగుతుందని కొందరు చెబుతున్నారు. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ఆడియన్స్ ని అలరిస్తుందో చూడాలి. రాజా సాబ్ తో పాటుగా ప్రభాస్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ని కూడా షూటింగ్ చేస్తున్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ అవుతుందని తెలుస్తుండగా ఫౌజీని నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,